# నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

సోమవారం 20 నవంబర్ 2023 | MONDAY, NOVEMBER 20, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 12




నకిరేకల్‌లో సీఎం కేసీఆర్ సభా ఏర్పాట్లు



బొమ్మల రామారం మండలం తూముకుంటలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

2లో..

## అభివృద్ధిని చూసి ఓటేయండి

**సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామాలకు కొత్తరూపు**

**కాళేశ్వరం జలాలతో బీడు భూములు సస్యశ్యామలం**

**కాంగ్రెస్, బీజేపీ హామీలు నమ్మొద్దు**

**బొమ్మలరామారం మండలంలో బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి ప్రచారం**

తొమ్మిదిన్నరేండ్లలో బీఆర్ఎస్ సర్కారు చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని, ఎన్నికల వేళ సాధ్యంకాని హామీలు ఇచ్చే పార్టీలను నమ్మొద్దని బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. బొమ్మల రామారం మండలంలోని పలు గ్రామాల్లో ఆమె ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ అన్ని వర్గాలకు మేలు చేసేలా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు విని అభివృద్ధిని దూరం చేసుకోవద్దని సూచించారు.

*– బొమ్మల రామారం, నవంబర్19*

## నేడు నల్లగొండ జిల్లాకు

# గులాబీ దళపతి



- నకిరేకల్, నల్లగొండలో ప్రజా ఆశీర్వాద సభలు
- సీఎం కేసీఆర్ రాకకు సర్వం సిద్ధం.. భారీగా తరలి వచ్చేందుకు జనం సన్నద్ధం
- రేపు సూర్యాపేటకు సీఎం కేసీఆర్

9లో..

నల్లగొండ జిల్లాలో మరోసారి బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటించనున్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా నకిరేకల్, నల్లగొండ నియోజకవర్గాల్లో తలపెట్టిన ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ పాల్గొననున్నారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు నకిరేకల్‌లో, సాయంత్రం 4 గంటలకు నల్లగొండలో జరిగే బహిరంగ సభల్లో ప్రజలనుద్దేశించి కేసీఆర్ ప్రసంగించనున్నారు. సభలకు సంబంధించిన ఏర్పాట్లన్నీ ఇప్పటికే పూర్తయ్యాయి. ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సభలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చేందుకు ఆయా నియోజకవర్గాల్లో ప్రజలు సిద్ధమవుతున్నారు. నేడు జరుగనున్న సభలతో ఉమ్మడి జిల్లా పరిధిలో మొత్తం 11 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేసీఆర్ ప్రచారం పూర్తి కానున్నది. మంగళవారం సూర్యాపేటలో జరిగే చివరి సభలో కేసీఆర్ పాల్గొననున్నారు. ఇప్పటివరకు జరిగిన అన్ని చోట్లా ఉద్యమ నేత, అభివృద్ధి ప్రదాత కేసీఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్19(నమస్తే తెలంగాణ)*

## నేడు జిల్లాలో

# కేటీఆర్ పర్యటన

**వలిగొండ, యాదగిరిగుట్టలో రోడ్ షో**

**10వేల బైక్‌లతో ఘన స్వాగతానికి ఏర్పాట్లు**

**పెద్దఎత్తున తరలిరానున్న బీఆర్ఎస్ శ్రేణులు**

**25న భువనగిరికి హరీశ్‌రావు**

12లో..



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సోమవారం జిల్లాలో పర్యటించనున్నారు. క్యాంపెయిన్‌లో భాగంగా బీఆర్ఎస్ ఆలేరు, భువనగిరి నియోజకవర్గాల అభ్యర్థులు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించనున్నారు. వలిగొండ, యాదగిరిగుట్టలో జరిగే రోడ్ షోలో పాల్గొనున్నారు. అనంతరం కార్నర్ మీటింగ్‌లో ప్రసంగించనున్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ శ్రేణులు ఏర్పాట్లు చేశాయి. కేటీఆర్‌కు బైక్ ర్యాలీలతో ఘన స్వాగతం పలకనున్నాయి. పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. కేటీఆర్ పర్యటనతో పార్టీలో మరింత జోష్ నిండనున్నది.

*–యాదాద్రి భువనగిరి, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ)*

## కాంగ్రెస్, బీజేపీకి

# ఓటమి తప్పదు



3లో..

భువనగిరి మండలం నాగిరెడ్డి పల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి ర్యాలీకి పెద్ద ఎత్తున హాజరైన జనం, డప్పు వాయిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

## నకిరేకల్‌లో ప్రగతి వెలుగులు

- నియోజకవర్గంలో రూ.1500కోట్లకు పైగా అభివృద్ధి పనులు
- చిరుమర్తి లింగయ్య కృషితో మారుతున్న రూపురేఖలు
- బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టుకు రూ.150 కోట్లు.. ట్రయల్ రన్ పూర్తి
- రూ.32 కోట్లతో నకిరేకల్ ప్రభుత్వ దవాఖాన 100 పడకలకు అప్‌గ్రేడ్
- రూ.100 కోట్లతో అయిటిపాముల లిఫ్ట్ నిర్మాణం
- మన ఊరు-మన బడిలో 87 పాఠశాలల పునరుద్ధరణ

5లో..



**బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం**

**అన్ని వర్గాలకు మద్దతు సీఎం కేసీఆర్‌కే**

**ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి**

అన్ని రంగాల అభివృద్ధితోపాటు గడపగడపకూ సంక్షేమ పథకాలు అందిస్తున్న బీఆర్ఎస్‌వైపే సబ్బండ వర్గాలు ఉన్నాయని, ఎన్నికలప్పుడే కనిపించే కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు ఓటమి తప్పదని బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. భువనగిరి మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పైళ్ల మాట్లాడుతూ తొమ్మిదిన్నరేండ్లలో గ్రామాలు, పట్టణాలు ఎంతో అభివృద్ధి సాధించాయని, దేశానికే ఆదర్శంగా పాలన సాగిస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని అన్నారు.

*– భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 19*